# రామదాసు మళ్ళీ పుట్టాడు!

భమిడిపాటి రామగోపాలం

"బ్యూటిఫుల్. బాలాజీ, సింప్లీ బ్యూటిఫుల్" బైనాక్యులర్స్‌తో వివిశీరా కొంత కింతిమంచి కవడ దృశ్యాన్ని ఒకటి, రెండూ, మూడు అర్థ రౌండ్లో చూసి అంది జ్యోతి. ముందున్న బండ పిడిమంచి కాలుతీసి చదునుగా ఉన్నచోట వెయ్యబోయి, తూలింది. బాలాజీ వెనకనుంచి ఆమె నడుంమీద రెండు చేతులూ వేసి పడిపోకుండా ఆపాడు. 'సారీ' అన్నాడు.

"నాన్సెన్స్..... థాంక్స్, మీరు పట్టుకోకపోతే పదహారు వందల రూపాయల బైనాక్యులర్స్ … నాశనమయ్యేది."

సాయంకాలం నాలుగు కావస్తోంది. అయినా జ్యోతికి అక్కణ్ణుంచి తొందరగా దిగి వెళ్ళిపోవాలని లేదు. …ని చలిగాలికి కొంత అలవాటుపడిపోయినట్లుం… దాహంగా వుంది. బాలాజీ అమరవం… ఉన్న గిరిజన… శిలా చకచకా కొంతదిగిపో… వుంటే అతని నడక అందుకోలేక "ఉండండి మరీ—" అని గుమత్తా … అని భుజాన్నీ, తరవాత అతని చేతినీ పట్టుకుని దిగింది.

రైల్వే క్రైమ వెస్… నికని కొంత సామన్లలో నేం కొంత … చేసేరు. అక్కడికి చేరేసరికి అతని … చేతికి ఆమె హేండెయ్యి … ఆ … అమరవం … కనబడ్డారు.

అక్కడ … నుంచి … నీళ్ళు తాగారిద్దరూనూ. "అబ్బ, … కోల్డ్‌వాటర్ కన్నా చల్లగా వున్నాయి" అంది జ్యోతి.

"ఈ టన్నెల్లోంచి అవతలి వేపుకి వెడితే అక్కడొక అత్యద్భుతమైన వంతెన ఉంది. అది చూడాలి మనం. ఓపికుంటే పద." అన్నాడు బాలాజీ రైలు మీద కొంతదూరం జ్యోతిని నడిపించి.

సారంగం నెంబరు, సముద్ర మట్టానికి ఆ ప్రదేశం ఎంత ఎత్తున ఉన్నదీ ఆవివరం, సారంగం లోపలి వాలు, పొంత కాలూ వ్యాసార్థం, రెండువైపులా లైను ఏర్పరిచే కోణాలు, అవన్నీ మనసులో చదువుకుని, "టన్నెల్ పొడవు" అన్న అంకె చూసి "మైగాడ్. రెండు వందల మూడు మీటర్లా? అంటే ఒక ఫర్లాంగుంటుందా?" అంది జ్యోతి ఆ అంకె మీద వేలు పెట్టి.

బాలాజీ ఆ చేతిని అందుకుని, చేతిలో వున్న ర్యాప్‌పేపరునుంచి కొంచెం ముక్క చింపి, ఆమె వేలికి అంటుకున్న తడి పెయింట్ తుడిచేడు. చక్రాల రేఖల్లో ఇరుక్కుని కొంత రంగు ఇంకా వుండిపోయింది. కళ్ళకి దగ్గరగా ఆ వేలు తీసుకెళ్ళి పరిశీలనగా చూసి- "కిరోసిన్‌తో కడిగితేగాని పోదు" అన్నాడు. "ఏంటన్నావు? ఒక ఫర్లాంగా?" నవ్వాడు— "ఈ లైను మీద ఈ సెక్షన్‌లో వున్న సారంగాలు మొత్తం యాభై అయిదనుకొంటాను. అందులో ఒకటేం- ఎనిమిది వందల యాభై మీటర్ల పొడవుంది తెలుసా!......... అంటే. దగ్గిరదగ్గిర నాలుగున్నర ఫర్లాంగు లన్నమాట."

"అంతా చీకటి?"

"ఆ, అంతా చీకటే అవ్వాలవింది. కాని, అదృష్టవశాత్తు సారంగం ఓ రెండుచోట్ల మరీ కొండ మధ్యనుంచి కాకుండా వొడ్డుకి; పది, పదిహేనడుగుల దూరంలో వెళ్ళడం తటస్థించింది. అక్కడ, అంటే ఆ రెండుచోట్లా అన్నమాట;, ట్రాకు మీదికి ఇటో అయిదు మీటర్లూ అటో అయిదు మీటర్లూ మేర వెలుతురు పడేటట్టుగా మిగిలిన కొండ భాగాన్ని పగలగొట్టి వట్ టన్నెల్స్ ఏర్పాటు చేసేరు."

"ఇప్పుడీ రెండువందల మూడు మీటర్ల టన్నెల్లో అలాంటి వెంటిలేటర్స్ లేవా?"

"ఊఁహూ.... లేవు.. ఇంకా నయమే మరికొంచెం అవతల నాలుగువందల పదిహేను మీటర్ల టన్నెలొకటుంది. అం… లోనూ లేదు, అంటే రెండు ఫర్లాంగుల మేర అందులోంచి మనుషులు కటికచీకట్లో అంతా రాతిగాలిపీలుస్తూ వెళ్ళాలన్నమాట"

"రాతిగాలే కదా. అందువల్ల ప్రమాదమేమీ లేదుగా."

"జియాలజీ చదివావు కనక నువ్వలా అంటావు. కాని, ఆ సారంగం నిర్మాణం జరిగిన నాటినుంచి నేటివరకు — అం… అయిదేళ్ళపాటు — ఆ రెండు ఫర్లాంగుల మేర ఏర్పరచిన నేలమీద ఒక్క చుక్క అయినా నీరు పడలేదు. నీరుపడిన నేలనుంచి వచ్చే అరోమా — స్మెల్లాఫ్ సాయిల్ — తియ్యగా ఉంటుంది కదా. తీసి అక్కడ మృగ్యం."

"ఏమో, మీరు సన్ ఆఫ్ ది సాయిల్ కనక స్మెల్లాఫ్ ది సాయిల్ సంగతి మీకే బాగా తెలియాలి." అని నవ్వింది జ్యోతి.

"నన్ను అవమానిస్తున్నావు." బెదిరించినట్టు వేలు చూపిస్తూ అన్నాడు బాలాజీ.

"నాకలాంటి సంకుచిత దృక్పథం లేదని మీకు బాగా తెలుసు."

"అయ్యబాబోయ్, ఏమిటా చప్పుడు. మన ముందునుంచి రైలుగాని వస్తోందేమిటి, కొంపదీసి..... అయ్యో ఇక్కడ చిక్కుపడిపోతామే ఎలాగ?"

"ఏం పరవాలేదు జ్యోతీ; రైలొస్తే మంచిదే కొంత లైటింగ్ వస్తుంది."

"లైటింగ్ వెనకనుంచొస్తే బావుండును. ముందునుంచి కళ్ళల్లోపడి ఒకటే గ్లేర్.... ఎదరేముందో కనబడి చావటం లేదు."

"ఏదో ఒకటి.... ఈ లైటు సాయంతో కనీసం యాభై గజాలైనా ఫ్రీగా నడిచేస్తాం గుడ్డిలో మెల్ల."

"లైనుమీదినుంచి దిగి పక్కన నడుద్దాం బాలాజీ; రైలు దగ్గిరైపోతోంది."

"దిగుదాం, దిగుదాం! ఇంకొంచెం



దగ్గిరగా రాపీ రైల్ని."

"అయ్యో రెండువేపులా ఇ తలేపి ఒంతలున్నాయి; ఇవ్వుడెలాగ జాల ఉీ?"

"గాభరా పడకు .... మవ్వ ి ఒంత మీది కెక్కు. నేనికువేపు ఈ ద దమీది. కెక్కిపోతాము .... ఊ, త్వరా! .... అమ్మయ్య, మంచువేషంతు. ం తివైపు వంగో అంతేగాని రైలువైపు వం ుకు.... తెల్సిందా? ఓ.కే....పీయూ"

ఆ రైలు పూర్తిగా వెళ్ళిపో యేలోగా విపరీతమైన ఒంటరితనం అనుభ ంచింది జో తి. బాలాజీకూడా ఈ బం కమీదికే ఎందుకెక్కేడు కాదు! .... ప్రె ఇంలేని వలభైపేడు వ్యాగన్లూ దబ్‌దబ్ ని ధన్ ధన్ మని వికారంగా చప్పు న్నచేస్తే చివర్నివున్న పాసింజర్ బో గి లోం చి ఎవరో తలవిచూపి ఏదో పా ట గా ం టి అరుపు .... గార్డు అనుమానంగా టా వట్టయింది .. మొకాలవున్న ఇంజన్ లోంచి తెల్ల పాంటూ, ఎర్ర చొక్కా, తెల్ల టోపీ ధరించిన వడికారు మనిషి మాత్రం 'టాటా' చెప్పేడు. "ఇద్దరం కలిపి ఒకే దగ్గిర నిలబడుంటే యెంత బావుండేదో" అనుకుంది జోతి.


మళ్ళా భయంకరమైన చీకటి....

బాలాజీ ఒక్క చెయ్యే అందించాడు. తడుముకుని రెండో చెయ్యి అందుకుని, చంటి పిల్లలా అతన్ని కరుచుకుంది ఆర్ట్ 'యాంటిక్‌తో మాస్టర్ డిగ్రీకి చదువు తున్న మిస్ జోతి పవన్ కుమార్ చౌధురి.

"గొప్పగా వుంది, బాలాజీ! క్వయిట్ థ్రిల్లింగ్!"

"అవును, థ్రిల్లింగే, ఇంకా అప్పుడే ఏంచూశావు? అని, కౌగిట్లోంచి ఆమెని ట్రాక్ మీదికి మధ్యగా దింపు తూ అన్నాడు బాలజీ" కొంచెం త్వరగానడు.





"మాంచి అద్భుత... చూపిస్తాను:" ...ఇంతసేపూ పడి...న వేగానికి వాలు ...త లిందే వేగంతో ...తి చెయ్యి పట్టు ...పరుగెత్తించాడు.

ఆ అద్భుతమేదో ...దాలనే కోరికతో ...పె బాలాజీ చెప్పేదు కనక అది ...భుతమే అయ్యుంటుందన్న నమ్మ...తో ఉత్కంఠ పెంచుకుని, చంద్రమతి ..., దమయంతి, ద్రౌ...ది-ఎవరూ పడవ ...ంత జోరుగా, తప్పుకుంటున్న ...ప్రేమ లెక్కయినా ...ట్టకుండా పడిచి, ...ంగం దాటేసి, అక...డ లెవెల్ రాయి... ముంటే దానిమీద కూర్చుండిపోయింది ...తి, ఆయాసంతో రొప్పుతూ.

"అటుచూ తమ చూడు!"

చూపింది జోతి, ఆ వేలికి తిన్నగా ...పెద్ద రైలు, ఎదురుగా పరుచుకుని ...్న కొండ స్లోపు మీదుగా, ఇప్పుడు ...న రైలుకి అభిముఖంగా ...లో పరుగెడు...ది. అటు వేపు చూసేదాకా దాని ...ప్పుడెందుకు వినిపించలేదో అర్థం కా...దు.

"ఆ లైన్ ఎక్కడికి ...తోంది మరి?" ...డిగింది జోతి. ...కాలం రైలు ...్చి దృష్టిని బాలాజీ ముహం మీదికి మా...ి.

అమాయకత్వంచూసి గదుమువా... నవ్వు నవ్వాడు బాలాజీ. "అదే చూపిస్తా నన్న అద్భుతం.... ఇప్పుడు మనం టన్నెల్లో ఉం... వేపు వెళ్ళిన రైలూ ఒక్కటే. ఈ రైలూ ఒక్కటే. అంటే ...గం గుండా, 'ఎస్' ఆకారం... కొండని కొంత దాటి, అక్కడ ... కష్టంకూడా అసాధ్యం అయి... మళ్ళా స్లోపు మీద వెడుతోందప్పు... రైలు. అర్థమైందా?

అర్థం కాకపోయేదే .... కాని ... వున్న ఇంజన్‌లోంచి ఇందాక "టాటా" చెప్పిన తెల్ల ప్యాంట్... దొరక్క లోపే-దానికి ముందు గా... దానికి ముందు పాసింజర్ బోగీ...

మైమరచి, ఎప్పుడూ రైలే ... దాన్నా అలా చూస్తూ కూర్చుండిపో... జోతి.

చూపింది రైలే అయినా ... పథంలో మెదిలినవి మాత్రం మా... నిర్మించిన ఈ మహత్తరమైన లైను, ఈ లైన్ సందర్శనంద్వా... కిప్పటిదాకా కనబడ్డ చిత్ర వి... ఆశ్చర్యకర అద్భుత రమణీయ ... మనోజ్ఞ సుందర దృశ్యాలే.

రైలు కనుమరుగైంది. రైలు వంది కింద అంతసేపూ ఆణిగి వుండి, ఆ తరవాత ఈ తరవాతకూడా అలాఉంటూనే వున్నదే ఆ నల్లని ఇసుప పట్టా మీది తెల్లని అధూరాలల మెరుపు ఆ సాయంకాలపు వెలుతురులో కనబడింది జ్యోతికి. చూపును అక్కణ్ణుంచి ఇక్కడికి తెచ్చే లోగా, ఒకే కొండ కాలూకు రెండు ముఖాలైన ఆ స్లోపుకీ ఈ స్లోపుకీ మధ్య, విశాలంగా లోతుగా అద్భుతంగా వున్న లోయ కన బడ్డది. ఎంత విశాల మది? అక్కడ బరు వైన రైలు ఇసుప పట్టాలమీద ఆవేగంతో నడుస్తూఉన్నా ఇక్కడికి అంత తక్కువ చప్పుడు వినిపించేటంత!... ఎంత లోతు! దాదాపు ఆరొందల డెబ్బయి అడుగుల ఎత్తుంటే కాదీ. యూకలిప్టస్ చెట్లు ఒక చెట్ల తలకాయల్లా గజిబిజిగా, యూనివర్శిటీ లేడీస్ హాస్టల్ పై దాబా మీద నుంచి చూపి వప్పుడు పక్కాని పద్మ ఎస్.ఎన్. శర్మ గార్డెన్ లో పెరిగిపోయిన ఖాళీ స్థలాల్లో పిచ్చిగా పెరిగిన పచ్చగడ్డి మొక్కల్లా కని పించేటంత: మరి ఎంత అద్భుతం, అంటే., దానికి పరిమితి అవధీలేదేమో అనిపించేటంత:

"పద ఆ వంతెన చూద్దాం." అని జ్యోతి భుజమ్మీద చెయ్యివేసి అన్నాడు బాలాజీ.

బలంపీడనం పడ్డ అతని చేతిని మెడతో అక్కడే నొక్కిపెట్టి. "ఊహూ. కాసే పిక్కడ కూర్చుని వెళదాం." అందిజ్యోతి.

"రెండు రైల్ పోస్టుల ఒక దగ్గర వేస్తారు. మరి నేనెక్కడ రాచోమ?"

"మీరు నాది మీదనే నా పక్కన కూర్చోండి."

చాల్లేదు, వ్లంం.

"వెంటనే ఇంకెం చేస్తుంటారు. హైదరావాల్లో అయితే సూర్యాస్తమయం ఆరున్నరకే చీకటి ముసురు పాపుతక్కువ ఏడింటికే కావచ్చు. ఇక్కడ పడమటి సూర్యుడికి తూర్పు కనుమ అడ్డొచ్చి అయిదున్నరకే వెల్తురు మాయం పోతుంది.... నీకు వంతెన చూడాలనుకుంటే వెంటనే బయల్దేరు.... లేకపోతే వెనక్కి పోదామంటావా?"

"అదేం కుదరదు" అని నొక్కి వది లిన స్ప్రింగులా లేచింది జ్యోతి. సొరంగం బయటఉన్న రైల్ ట్రాక్ ప్రక్కని పచ్చటి కాలిదారిగుండా ఒక అర్ధకిలో మీటర్ నడిచారిద్దరూ." ఇంకాయెక్కడ మీరు చెప్పిన బ్రిడ్జి? అని నాలుగైదు సార్లు అడిగింది. "ఏంనడవలేకపోతున్నావా" ...."ఇదిగో వచ్చేశాం...."..... "ఆ టేకు చెట్లు కనబడుతున్నాయిచూడూ, అక్కడ." ....అంత అద్భుతమైన వంతెన కానవి పించవచ్చుగాని చాలా రోజులు గుర్తుండి పోతుందా దృశ్యం."....ఇలా చెప్పుకొని తీసుకొచ్చాడు బాలాజీ, వెనక నడుస్తున్న జ్యోతిని.

కాలిదారిమీంచి రైల్ట్రాక్ ఎక్కాడు బాలాజీ. "జాగ్రత్తగా అడుగెయ్యి"

ఒకసారి దిగువకి చూడు, ఆ స్లీపర్ల మధ్య ఖాళీలోంచి!" అన్నాడు బాలాజీ.

కళ్ళు తిరిగాయి జ్యోతికి. "బాబోయ్" అని అడుగు వెనక్కివేసి బాలాజీని కౌగిలి వేసుకుంది. అతను నెమ్మదిగా విడిపించు కుని "ఎలావుంది?" అన్నాడు చిరు నవ్వుతో.

"అద్భుతం అన్నారు మీరు. అన్యా యం. ఇది భయంకరంగా వుంది!"

"రెండోసారి అవమానం పొందిన సీతాదేవి తన గర్భంలో విలీనమైపోడానికి వీలుగా చీలవేసింది భూమాత. అలాగ, కొండ చీలిందక్కడ. చీలిక వెడల్పు, అంటే వంతెన పొడవు ఆరు మీటర్లకు మించి ఉండదు. అయితే లోతు?.... .... కళ్ళు పక్కనున్నవాణ్ణి పెనవేసుకున్నంత!

ఈమాటు తనే అతన్ని పట్టుకుని వొంగి తొంగి చూసింది జ్యోతి అక్కడ ఆ "కింద ప్రవాహం ఏమిటి? ఒక గీతలా వుంది; ఉందా లేదా అన్నట్టు!" అంది

"తెల్లగా నురుగుంది, చూడు."

"ఔను."


"తెల్లనివన్నీ పాలుకావు." నవ్వి ఆమెని అక్కణ్ణుంచి తప్పించాడు. "అంత సేపు చూడకు; కళ్లు తిరుగుతాయి. కొందరికైతే కడుపులో తిప్పి వాంతి అవుతుంది కూడాను."

జ్యోతికి కళ్లు తిరగలేదు. ఆనందంతో చెమ్మగిల్లాయి, అంతే.

"ఆ నీళ్లు పారేచోట నీటికాలు వెడల్పు రెండుమీటర్లు.... నువ్వు గీతలా ఉంద న్నావే, ఆ గీత వెడల్పు ఆరడుగుల మేరన్! ఆ గీత తెల్లగా కనిపించడానికి కారణం: ఆ కాలు; దానికిందవున్న రాళ్ళ మీంచి పారే వేగం! అక్కడ ప్రవాహా న్ని తాత్కాలికంగా ఆపి; దానికింద నాలుగు మీటర్ల పునాది తీసి, ముందుగా పోతపోసి ఉంచుకున్న ఉక్కుస్తంభాన్ని దాంట్లో నిల బెట్టారు. ఆ స్తంభం పొడుగు; అంటే ఈ వంతెనఎత్తు - నూటతొంభై రెండు అడు గులు. అంతదూరం నుంచి చూస్తున్నావు కనకనే, ఆరడుగుల వెడల్పుగల నీటికాలువ నీకో సన్నటి గీతలా కనబడుతోంది."

"ఇదంతా జపాన్‌దేశపు ఇంజనీర్లు కట్టిందేగా."

"అదే, మన దౌర్భాగ్యం. ఏ మాత్రం బాగున్నా ఆదేదో విదేశీ మహిమ అయ్యుం టుందనీ, మనవాళ్ళ తలం బుర్రెక్కి పిందనీ అనుకోడం. ఏమాత్రం అపకారం జరిగినా అందులో విదేశీహస్తం వుందని అనెయ్యడం. .... .... సరిగ్గా ఇక్కడ యిమడక పోవచ్చనుకో అయినా ఇలాంటిదే ఒక జోకు చెప్తాను....



మధ్య ఒక సమాచార శాఖ ఉన్నతాధికారి ధవిళేశ్వరానికొచ్చి ఆనకట్ట, కాలవల సిస్టమ్ని చూసి తెగబావున్నాయని మెచ్చుకోగా; అక్కడ స్థానిక అధికారి ఒకరు అదంతా కాటన్ దొరగారి చలవ అని విన్నవించుకోడం జరిగింది. దాంతో ఆ ఉన్నతాధికారి "కాటనా? ఎవరాయన? ఇక్కడ కలెక్టర్ చేశాడా?" అని అడగడంతో చుట్టూ ఉన్న వాళ్ళకి మతులు పోయినంత పనైంది. అంటే ఏమిటన్న మాట, ఆంధ్రులమై వుండి మనం, సర్ ఆర్థర్ కాటన్ ఎవరో, చార్లెస్ ఫిలిప్ బ్రౌనెవర్, అలాగే మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారెవరో గుర్తుపెట్టుకోక పోయినా ఎంతో ఉన్నతాధికారాలు నిర్వహించగల గుండె నిబ్బరం కల వాళ్ళంగా ఉన్నామన్నమాట"

హఠాత్తుగా అతని వాక్ప్రవాహం ఆగిపోయింది.... వంతెన అవతలి వైపునుంచి గర్ మని చప్పుడు వినపడింది. "భలే. ఏం అదృష్టం." అన్నాడు జోతిని ట్రాక్ మీంచి దింపాడు.

"ఏంటది?"

"ట్రాలీ. అందులో లిఫ్టడిగి, మనం రైలెక్కవలసిన స్టేషన్‌కి వెళ్ళిపోదాం."

ట్రాలీ అల్లంత దూరాన ఉండగానే చెయ్యి అడ్డంపెట్టాడు, బాలజీ. ట్రాలీ నెమ్మదైవచ్చి, పీల్లున్నచోట ఆగింది ముందుకూర్చున్న "పి. డబ్ల్యు. ఐ."తో బాలాజీ మాట్లాడాడు. అతను ఒక పక్కకి ఒదిగి కూర్చున్నాడు. అంత సేపటివరకు అతని పక్కన కూర్చున్న "ఏస్. పి. డబ్ల్యు. ఐ." లేచి వెళ్ళి వెనకాల "కళాసీ" లతో బాటు నిలబడ్డాడు.

ఏటవాలైన రాళ్ళ ఇద్దరికి చాలు

వాళ్ళు ప్రేమికులైతే మరింపీలు.

దుర్భరమైన చలిని కేవలం డిపార్ట్‌మెంటల్ కబుర్లతో గడిపారు, జోతి బాలాజీ. రైల్వే స్టేషన్‌కి సుమారు రెండు వందల అడుగుల దిగువన ఉన్న గ్రామానికి వెళ్ళి; ఉడికించిన పెండలం దుంపలూ, కొర్రన్నంతిని, మేకపాలు తాగి అర్థరాత్రి వరకు స్టేషన్‌లో రైలుకోసం చూస్తూ గడిపారు. అతి కష్టం మీద రాత్రి విగంటలు దాటాక స్టేషన్ వరండాలోంచి లోపలికి ప్రవేశం సంపాదించారు.

"కిరండూల్" నుంచి ఇనప ఖనిజం మోసుకొచ్చిన గుడ్స్ రైలు రాత్రి ఒంటిగంటన్నర కొచ్చింది ఆ స్టేషన్‌కి. అందులో ఉన్న ఒక్క పాసింజర్ బోగిలోను కిక్కిరిసిఉన్నారు జనం. అయినా అందులో ఒక బెంగాలీ కుటుంబం ఉన్నట్టు పసిగట్టి బాలాజీ, "వాళ్ళతో మీ భాష మాట్లాడు" అని మోచేత్తో పొడిచాడు జోతిని. పని జరగొచ్చు. మనక్కావలసింది వొక్కసీటే.... మీవాళ్ళకి భాషాభిమానం మహామెండు కదా." అని జోతి తనని కొట్టబోయినట్టు చేతులడ్డం పెట్టుకున్నాడు.

ఏమైతేనేం, పనిచేసింది. భాష మేలు చేసి పెట్టింది కూడానూ.

o o o

ఉదయం ఏడు గంటలకి వాల్తేరు 'మార్షలింగ్ యార్డ్' దగ్గిర రైలు ఆగింది. జోతీ, బాలాజీ రైలు దిగి. "మర్రిపాలెం" బస్టాప్ కొచ్చి, ఇరవై తొమ్మిదో నెంబరు సిటీ బస్ వచ్చేలోగా 'చాక్లెట్' తాగి, బస్‌లో వచ్చి కృష్ణచైతన్య మఠం దగ్గిర దిగారు.

"ఈ ట్రిప్పులో చాలా కష్టపడుంటావు. కాని బాగా ఎంజాయ్ చేసుంటావని కూడా అనుకుంటాను." అన్నాడు బాలాజీ. కెమెరా సంచి అందిస్తూ.

"ఆ మాట వేరే చెప్పాలా? ఎంతో శ్రమ పడ్డాం, నిజమే. అయినా ఎంత సాధించాం!.... ఏమాత్రం అలసట విచారించలేను నాకు. థాంక్యూ వెరి వెరి మచ్.... మరి, ఈ రెండు రోజుల్లో ఫిలిం లన్నీ అర్జంటుగా డెవలపింగు ప్రింటింగు చేయించాలి. ఈ జ్ఞాపకాలు తలలోంచి చెరిపోకుండా నోట్స్ రాసేసుకోవాలి.... సాయంకాలాని కల్లా తెచ్చి ఇచ్చేస్తారుగా?"

o o o


స్నానం చేసి బట్టలు మార్చుకుందో లేదో, వార్డెన్ నుంచి కబురొచ్చింది "మీ నాన్నగారొచ్చారు. హాస్టల్ ఆఫీస్ రూమ్‌లో నీకోసం చూస్తూ కూర్చున్నారు. అర్జంటుగా రా" అని.

అప్రయత్నంగా టైమ్ చూసుకుంది జోతి. ఎనిమిదీ సలభై. కాసేపు ఆలస్యమైతే మెస్‌లో టిఫినుండదు. ఈ ఆదివారం క్లాసులేమీ లేవు. అంచేత రాత్రి తీరని నిద్రా నిన్నటి అలసటా ఈ పూట తీరుతుందా మనుకుంది.

నాన్నగారొస్తే కారు ఉంటుంది. ఊళ్ళో ఆయన పలకరించగల బెంగాలీ మిత్రులు అయిదారుమంది ఉంటారు. వాళ్ళందరి ఇళ్ళకీ తీసికెడతాడు. ఎక్కడో "బ్రేక్ ఫాస్ట్", మరెక్కడో "లంచ్". మధ్యలో ధారాపాతంగా 'టీ' లు 'కుశన్ పీ' వోటలు దగ్గిర 'ఈస్ట్ పాయింట్ గెస్ట్ హౌస్'లో దిగుతారు. అతర్నే అక్కడికి చేరాలి. అప్పుడు తనని నిజంగా నిండుగా పలకరిస్తాడు. "మరేంటి సంగతులు జోతీ డాళింగ్" అంటూనూ. దానికి బాదత్వం. ఫాత్తేర్ ఇనస్పెక్షన్ కొస్తే ఇరవైనాలుగు గంటలకి మించి ఎన్నడూ ఉండడు, కాని ఆయన వెళ్ళేచోటికల్లా తనూ వెళ్ళవలసిందే.

"కమాన్, జోతి డాళింగ్, ఎలా వున్నావు?"

బెల్ బాటమ్, స్లాకూ వేసుకున్న జోతి



ముద్దు బిడ్డలా వుంది.

తండ్రి దగ్గర చేరి, ఆయన కూర్చున్న కుర్చీ చేతిమీద ఆనుకుని బుగ్గ మీద ముద్దు పెట్టింది జోతి. "హైప్, డాడీ ఎప్పుడు దిగావు?"

"నిన్న మెయిల్లో—"

గుండెలో రాయి పడింది జోతికి. ఒక్కసారిగా లేచి నిలబడి, బె...రించినట్టు వేలు చూపించి, "మ రి ... " అని, కోపమో భయమో తెలీకుండా క...ళ్ళ పెద్దవి చేసి చూపించింది.

"చాలా బిజీగా వున్నాను. నిన్నంతా ఫర్గివ్ మి డార్లింగ్. .... నిజ...కి ఇవాళ కూడా ఉండలేక వచ్చేశాను.... ...రే, మన కెంతో టైమ్ లేదు. నువ్వు వె...టనే బయ ల్దేరాలి. నిన్నొక మంచి ఎక్స్కర్షన్ స్పాట్‌కి తీసికెడతాను. మనం ఈ రాత్రికి వైజాగ్ రాలేక పోవచ్చు. ...చ్చినా ఏ పదకొండో, పన్నెండు గం...లో అయి పోవచ్చు.... వెంటనే గెస్ట్‌హౌ... కెళ్దాం... పో— ఓ జత బట్టలూ, అత...వసరమైన వస్తువులూ చిన్న పెట్టెలోనో వే...సుకుని రా. మార్నింగ్‌షోల్లో రావాలి."

జోతి, తను చాలా అలసి ...యివున్నానని, రాలేనని చెబుదామని మ...ల కోసం వెతుక్కుంది. చెరి ఆభిమాన అతనిది. ఏలాంటి ప్రతిమలాడ పెట్టి... అంతకి మించిన ముద్దుచేసి మొహ...టాట పెట్టి లాక్కు పోతారు....

"అమ్మాయికేమైనా సంబం...యి చూస్తున్నారా, సార్?" అంది వార్డెన్ నవ్వుతూ.

ఆ మాటకో జోతి తన ...యత్నాన్ని విరమించుకు లేచి వెళ్ళింది ఇప్పుడు తను ఏమన్నానో, నాన్నగారి సంగతలా వుంచి. "ఆడేమిటమ్మా, ...మన అంత యిరిగా చెబుతుంటేను; ...ఆది ...రమే కదా, వెళ్ళిరా! ఏముంది, మీరిక్కడ చేసే పని, మార్నింగ్‌షోల కెళ్ళోరమేగా" అంటూ తగులుకుంటుంది వార్డెన్.

● ● ●

కార్లోనే ఉద్యోగ ధర్మ మొదలు పెట్టారు, పవన్ కుమార్ చౌధ...

ముందు సీటో కూర్చున్న డిప్యూటీ చీఫ్ ఇంజనీరు. ఇతను ప్ర...శ్న ఏదైనా అడిగినప్పుడల్లా ఇటు వేపు త...ల తిప్పి సమాధానాలు చెబుతున్నాడు. ఆ...లా, నిద్ర లోకి జారుకుం జోతి.

ఓనా హృదయమా!

ఏ... టూ పిచ్చిమాటలు..
అంటూ
బా... బులా మాట పెట్టి
... గానే పిచ్చిగా నవ్వుతావ్
... కం లోని మార్మి... యూ,
మ... కమా ఎరుగ...
... టి మనసు నవ్వు
... ల్లో కేవలం
... ల్లి కోసా రం... –
... యంటే ఎలా నమ్మతావ్?
... కోతలో సుఖ...
ప్ర... హం కింద గుల రాయి
... రగూ శబ్దం ...
... ల్లో— అంతర్లీనంగా
మం... మెరుపుల తళుకుల్లా
ఏ భాషలో చెప్పమంటావ్
వృత్త... కాలన్నీ పోగొట్టుకున్న
... కవ్వని మాత్రం
భద్రంగా దాచుకున్న నీకు..

--బి.చంద్ర

హఠాత్తుగా "లే, డార్లింగ్" అన్న తండ్రి మాటకి మెలకువ వచ్చింది. "ఇక్కణ్ణుంచి మనం జీపులో వెళ్ళాలి."

చుట్టూ చూసింది జోతి, కారు దిగి. అన్నీ కొండలు చలిగా ఉంది. స్వెట్టర్లు, మఫ్లరూ, బ్రీఫ్ కేసు లోంచి లాగి ధరించింది.

జీపులో ముందు సీట్లో మధ్యని కూర్చుని "ఎక్కడున్నాం డాడీ, మనం?" అనడిగింది. పవన్ కుమార్ చౌధురి చిరునవ్వు నవ్వాడు. వెనక సీట్లో కూర్చున్న డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, "తూర్పు కనుమ లంటారే, వాటి తూర్పు అంచున ఉన్నా మమ్మా.... మీరు నిద్ర పోకండి. మంచి దృశ్యాలు మిస్సయి పోతారు" అన్నాడు.

"ఈ కొండల్లో అద్భుతమైన దృశ్యా... లున్నాయి డాడీ."

● ● ●

వొచ్చింది వేరే దార్లో అయినా, చేరింది నిన్నటి చోటికే కావడం; జోతికి చెప్పలే నంత విస్మయాన్ని కలిగించింది.

ఆ స్టేషన్‌లో రెండు మోటార్ ట్రాలీలు సిద్ధంగా ఉన్నాయి. స్టేషన్ మాస్టరు-నిన్న రాత్రి తనకి స్టేషన్ రూమ్‌లో ఈజీచేర్ ఇచ్చినాయనే-తనని చూసేడు కాని; పరి లించి "నిన్నటమ్మాయిలా వుందే" అను కోడానికిగాని అనడానికిగాని కావలసినంత తీరుబాటుగా లేడు. పైగా తన వేషంలో మార్పు. అయినా జోతి "నమస్కారం సార్". అని తెలుగులో చెప్పింది (డిప్యూటీ చీఫ్ ఇంజనీర్)"కి మంచి "కాంప్లిమెంట్" "షో" చేసేరు.)

"తమరు ఇనస్పెక్షన్ చెయ్య వలసిన ట్రాక్, ఈ స్టేషనుకి ఇటు రెండున్నర కిలోమీటర్లు, అటు ఒకటిన్నర కిలోమీటర్లూ ఉంది సార్. ముందుగా మనం దక్షిణం వైపు వెడతాం సార్. అట్నుంచి ఖాళీ రైలు బండి ఒకటొస్తుంది గానండి, ఇంకో రెండు గంటల వరకు రాదాన్సార్. ఇట్నుంచి ఒక లోడ్ బండి వస్తుంది సార్. అయితే అది మనం యిక్కడికి తిరిగి వచ్చాకనే ఈ స్టేషన్ దాటాలని స్టేషన్ స్టాఫ్‌కి చెప్పాం సార్."

"ఓ. కే"

ట్రాలీలు కదిలాయి. నిన్నటి దృశ్యాలు మళ్ళా కనబడ్డాయి. మనసు ముచ్చట వద్దా

మౌనంగానే చూసింది జ్యోతి టన్నెలు వంతెన, అన్నీ దాటాక 64 కె. ఎం. లని వున్న ఒక రాయి దగ్గర ఆగాయి, ట్రాలీలు.

అక్కడ ట్రాలీదిగి, ట్రాక్ మీది, ఫైల్లోంచి ఒక పెద్ద మ్యాప్‌తీసి పట్టుకు న్నాడు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్. కాగితం అంచులు మరెవరో పట్టుకున్నారు.

"ఇది, మొదట ప్రతిపాదించిన మార్గం సార్. అంటే తొలిసారి సర్వే (పరిశీలన) చేసిన మీదట ఆ ఇంజనీర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం సార్. అప్పుడు డి. ఇ. ఎన్. (డివిజనల్ ఇంజనీర్) రామదాసుగారు శెలవులోంచి డ్యూటీకొస్తే ఈ ప్రాజెక్టుకి వేశారు సార్, వార్ని. ఆయన ఈమార్గాన్ని మళ్ళీ సర్వే చేయించి, మార్చిన మార్గం సార్; అంటే ఇప్పుడు నిర్మాణం అయి పోయి మనం ట్రాలీల మీద వొచ్చినది; ఇదిసార్ ఈ రెండూ ఈ ప్లాన్‌లో వేర్వేరు రంగుల్లో గుర్తుగా చూపించాం; గమనించండి సార్. మొదటి మార్గం కంటె రెండోది ఏడువందల మీటర్లు పొడు గెక్కువ సార్. అది మొదటిది పాయింట్ సార్.... తరువాత; మొదటి ప్లాన్ ప్రకా రం మార్గం, ఈ దక్షిణంగాఉన్నసొరంగం నుంచి; కొండ మధ్యగా, సరాసరి మరో సొరంగం ద్వారా కొండ అవతలి అంచుకి చేరి; అక్కడ కొండ పడమటి అంచు ద్వారా కొంతదూరం సాగి; రెండు వందల అడుగుల వంతెనదాటి అరవై ఎనిమిదో కిలోమీటర్ చేరాలిసార్. అయితే, రామ దాసుగారు మళ్ళీ సర్వేచేయించి మార్చిన మార్గం ప్రకారం ఇక్కడొక సొరంగం, అది దాటగానే ఒక స్టేషను; ఆ తరువాత కొండ తూర్పు అంచున ఒకటిన్నర వేల మీటర్లు దారి; అప్పుడు వంతెన సార్. అక్కడ అరవై ఎనిమిది కిలోమీటర్ దాటాక ఏడువందల మీటర్ల మార్కు సార్ ఆ విధంగా; ట్రాక్ ఏడువందల మీటర్లు పెరిగింది సార్. ప్లాన్ రెండోది; అంటే డి. ఇ. ఎన్. రామదాసుగారు ప్రతిపాదించిందే; ఆమోదం పొందింది సార్. ఇంతలో రామదాసుగారిని మరోడివిజన్‌లో కీలకమైన ఉద్యోగంలో వేసేరు సార్. ఇక్కడ లైను నిర్మాణం అరవై నాలుగో కిలో మీటర్ చేరే వేళకి ఆయన; సుఖంగా హాయిగా ఉండే పనిలో ఉంటూ కూడా, తనంతట తానుగా అడిగి; పనిచెయ్యడంలో కష్టం మాట అటుంచి స్పాట్‌కి చేరుకో డమే మిక్కిలి యాతనతో కూడినదని తెలిసికూడా ఈ ప్రాజెక్టుకిట్రాన్స్ఫర్ కోరు కుని వచ్చారుసార్ అరవైనాలుగు నుంచి అరవై ఎనిమిది వరకు ఉన్న ఈ "రీచెస్" లో మామూలుగా అయ్యే ఖర్చుకన్నా సుమారు యాభై వేలు అధికంగా ఖర్చవు తుందని ఎస్టిమేట్లు వేసి ఆమోదం పొంది "బిల్సు" పాస్ చేసేరుసార్, అదిసార్; టూకీగా ఆడిట్ వాళ్ల రిపోర్టు సారాంశం సార్. ఇక మూడో పాయింటు సార్; విడిగా ట్రాక్ నిర్మాణానికి అయినఖర్చులో పెరుగుదల సంగతిఅలావుంచి; అదనంగా వొచ్చి పడ్డ స్టేషను, దాని నిమిత్తం శాశ్వ తంగా తగులుకొనేఉద్యోగాలూ, క్వార్టర్సు మొదలయిన వస్తుల ద్వారా నిర్వహణ చార్జీలు; ఈ వర్క్ తనే ప్రతిపాదించిన తనే చేయించడానికి రామదాసుగారు సిద్ధ పడ్డం; ఇదంతా చూసి ఇందులో ఆయనకి లాభించేదేదో ఉండితీరాలని సి. బి. ఐ. వారు వేలెత్తి చూపిస్తున్నారు సార్. ఆ తరువాత, డివిజనల్ ఇంజనీర్ రామదాసు గారి మీద డిపార్ట్‌మెంటల్‌గా చర్య తీసు కోమనడం; ఆయన్ని సస్పెన్షన్‌లో పెట్ట డం అవన్నీ తమకు తెలిసిన విషయాలే సార్."

పవన్‌కుమార్ చౌధురి మొహం ముడిచి; "తెలుసు; పదండి - 68 ఎక్క డుందో చూద్దాం" అన్నాడు.

"ఎస్. సార్."

ట్రాలీలు వెనక్కి మళ్ళాయి.

• • •

స్టేషన్‌లో పవన్ కుమార్ చౌధురికీ జ్యోతికీ భోజనాలు ఏర్పాటయ్యాయి. కీరి యర్ వాటర్ నుంచి ప్రత్యేకంగా నిర్ణ యించిన డీజిల్ ఇంజన్‌లో వచ్చింది.

"రిపోర్టులూ ప్లానులూ చూస్తూంటే విసుగ్గావుంది. అయినా, జ్యోతివాళింగ్; తప్పదు. మరొక్కసారి. ఈఆడిట్ రిపోర్టు ఆ సి. బి. ఐ. రిపోర్టు అలా చదివి విని పించమ్మా." అని కూతురికి చెప్పి ఈజీ చేర్లో నడుం వాల్చేడు; పవన్ కుమార్ చౌధురి.

• • •

అంతసేపూ దీక్షగా చదివి; ఆఖరు వాక్యం మొదట్లో తండ్రి వైపు చూసింది జ్యోతి.

"నిద్రపోతున్నట్లు"—అనుకుంది.

"డాడీ,"

"ఎస్, డార్లింగ్; పూర్తిచెయ్, నేను నిద్ర పోవడంలేదు"

"అదికాదు; మనం విశాఖపట్నం ఎలా వెడతాం? వచ్చినదారే; అంటే ముందు జీప్‌లోను, తరవాత కార్లోను. అంతేగా."

"అవును, ఏం?"

"ఎన్నిగంటలకి బయల్దేరుతాం?"

"ఓ సారీ!" లేచి కుర్చున్నాడు చౌధురి. "నీకిదంతా యమ బోరింగ్‌గా ఉండుంటాది ...కదా, ఈ ఇన్స్పెక్షన్ అయిపోయిం దిగా! వెంటనే బయల్దేరదామని చెప్తాను." లేచి నిలబడ్డాడు.

"అదికాదు డాడీ;" జ్యోతికూడా లేచి నించుంది. "నా ఉద్దేశం ఏంటంటే— మనం బుద్దర... అంటే జస్ట్ మనం యిద్దరమే- అలావెళ్ళి ఓ గంటసేపు బయట తిరిగి రావచ్చా? లేకపోతే- నీకూడావొచ్చిన అధికార్లు మనం వెంటనే వైజాగ్ వెళ్ళి పోవాలని పట్టుపడతారా?"

"లేదు, లేదు. గంటకాదు, రెండు గంటలైనాసరే; వాళ్ళు మనం తిరిగొచ్చే వరకు ఇక్కడే కాచుకూర్చుంటారు. ఎవడి కోసం? వాళ్ళకి జీతాలిచ్చేది అందుకే."

• • •

"ఈ గుహలు. డాడీ- ఇవి వేలకొలది సంవత్సరాలక్రింతం ఏర్పడినవి. అయితే; క్రీస్తుపూర్వం- అదీ మూడు, రెండు శతాబ్దాలమధ్య, ఎవరో వీటిని సంస్కరించి. తత్వవేత్తలకు వ్యాసయోగంగా చేసేరు. బౌద్ధ సంస్కృతి ప్రభావం కళింగరాజ్యం మీద పడినప్పటి శిల్పాలూ కుడ్య చిత్రా లూనూ ఇవి..... ఇదిగో, ఈ రాతిపలక మీద శిల్పంచూడు. కనపడీ కనపడనట్టుం దనుకో. ఆది బుద్ధుడి మహాభినిష్క్రమ ణం...." అదిగో అక్కడ బోధివృక్షం లాగా ఎవరో చెక్కారు చూడు! ఇందాక మనం చూసిన గుహలో భిక్షువుల ఆకారాలు; సన్యాసం స్వీకరించేటప్పుడు వాళ్లు అవలంభించవలసిన విధులూ; సూచనా మాత్రంగా శిల్పాల్లో మలచారు చూశావుగా.

ఎస్, ఎస్. నువ్వు చూపించకపోతే ఇవన్నీ చూడకనే పోదును.... అయినా నువ్వు చూపించడంలో వింత ఏముంది?

నీ చదువే ఇది కదా.''

'ఇవి ఇక్కడ వుండి పోయినవి. అయితే, బౌద్ధమతం వ్యాప్తిలో పరిణతిలో వున్న కాలంలోనివి. కాని అవశేషాలు ఇక్కణ్ణుంచి తీసుకుపోయి నేషనల్ మ్యూజియంలో భద్రపరచారు తెలుసా?'

'నిజంగా?.'

'మనం వైజాగ్‌నించి ఇక్కడికి రోడ్డు ప్రయాణంచేసి వొచ్చాం. మెయిన్‌రోడ్డు వైజాగ్‌నించి ఒరిస్సాగుండా మధ్య ప్రదేశ్‌కి వెడుతోంది. మనం కార్లోంచి జీప్‌లోకి మారాం. ఎందుకు ఈ బ్రాంచి రోడ్డు అంతబాగా లేదనేగా. అంటే, ఈ గుహాలుండే ఈ అద్భుతమైన ప్రదేశం; పురాతత్వ ప్రాముఖ్యంగల ఈ స్థలం చూద్దామని కోరికవున్నా చేరడానికి కష్టంగా వుండిపోయేది. మీ రైల్వేలైను ఈ గుహల ప్రకారం వేసివుండక పోతేను, అంతేగా. అంటే, ఈ రైలు మార్గం ఎలా వెళ్ళాలి అనే విషయంమీద రెండోసారి సర్వే చేయించి నాయన (డివిజనల్ ఇంజినీరు రామదాసో ఏదో అన్నారు, ఇందాక.) ఈ స్థలాన్ని రైలుద్వారా చేరడానికి తగిన వీలు కల్పించి, ఇక్కడ ఒక స్టేషనుకూడా పెట్టించాడు. అంతేకాక, మనం సముద్ర మట్టానికి పదిహేను వందల అడుగుల ఎత్తున ఉన్నాం. గుహలు చూడ్డానికి దాదాపు నూటఇరవై అడుగులు దిగివచ్చాం. ఈ రైల్వేలైను రాకపూర్వం గుహలు చూడ్డానికొచ్చే యాత్రికులు కొండమార్గం గుండా, బండలమీదినుంచి, తుప్పల్లోంచి నడచి, ఈ ఎత్తుకిచేరి, ఇక్కణ్ణుంచి ఎగురుకుంటూ, జారుకుంటూ, పడిపోతూ దిగేవాళ్ళు. మళ్ళా ఎక్కేటప్పుడు అంతకి అంతా బాధపడే వాళ్ళేమో కూడాను. ఇప్పుడు ఈ రైల్వేలైను నిర్మాణం పుణ్యమా అని, రైలుగట్టునుంచి గుహల వరకూ మిట్ట పల్లాలకీ పక్కని గ్రానైటు రాయితో, సిమెంటుతో మెట్లు, వాటిమీద నడిచేవాళ్ళు పరధ్యానంగా ఉన్నప్పుడు తూలిపడిపోకుండా పక్కన స్టీలు రెయిలింగ్సు ఏర్పాటు చేశారు. ఆ రెయిలింగ్సులో కొన్ని, ట్రాక్ నిర్మాణం కోసం వుపయోగించే పట్టాలు. ఇక్కడికి తీసుకొనేలోగా వంగిపోయినవీ వాడారు. అవన్నీ నువ్వు కళ్ళారా చూశావు...... మరొక్క విషయం డాడీ, గుహల్లోవల; రాతి స్తంభాలు, బోలెడు ఖనిజ సంబంధమైన మట్టి ఉంది. అది వాతావరణ ప్రభావానికి కరిగిపోయి, కారిపోవడానికి ఆస్కారం వుండేట్టిది. ఇన్ని శతాబ్దాలనుంచీ అలాగే కరిగి కారిపోతోంది కూడాను. అయితే, నేల అలాంటికోత పడిపోకుండా షిమెంటుతో అట్లుకట్టి, వాననీళ్లు వాటంతటవే జారిపోడానికి వీలుగా తూములు కట్టారు. ఆవిధంగా అపురూపమైన ఈ పురాతత్వ సంపదని కాపాడారు మీ రైల్వేవారు. దానికి పురాతత్వశాఖ విద్యార్థినిగా నా అభినందనలు డాడీ''.

ఒకసారి కళ్లు మూసుకుని, పాశ్చాత్య పద్ధతిలో వంగి, ''థ్యాంక్యు మై చైల్డ్'' అన్నాడు పవన్‌కుమార్ చౌధురి.

'నా అనుమానం ఏమిటంటే ఆ ఇంజినీర్ రామదాసుగారెవరో, కేవలం రైల్వే ఇంజినీర్‌గా కాకుండా, పురాతత్వ ప్రాముఖ్యంగల ఈ గుహలను దేశీయ విదేశీయ యాత్రీకులు సందర్శించడానికి వీలు కల్పించే సంస్కారిగా, యివన్నీ ఏర్పాటుచేసి, మనదేశానికి మనదేశమే స్వయంగా అమర్చవలసిన కనీస సౌకర్యాలు తానే ఒక ప్రతినిధిఅయి సమకూర్చేదేమోననీ, అంచేత అతను చాలా గొప్పవాడననూ, అందువల్ల రైల్వేకి కొంత ఖర్చు తగిలించుంటావొచ్చు. కాని ఆ ఖర్చును భరించవలిసిన బాధ్యత ఈ దేశానికి వుంది. దేశ ప్రభుత్వంలో ఒక శాఖ అయిన రైల్వేకికూడా వుందేమో. అది నువ్వు తేల్చాలి డాడీ.''

'ఆపు''. కోపంతో వూగిపోయి అరిచాడు పవన్‌కుమార్ చౌధురి. అంతలోనే తాను మాట్లాడుతున్నది ఎవరితోనో గుర్తొచ్చినట్లు, ''క్షమించు చిన్నారీ, నువు చెప్పినదంతా నిజమే కావొచ్చు. అతను నిజంగా గొప్పపనే చేసుంటావొచ్చు. మంచి దేశభక్తుడే కావొచ్చు. కాని, జోతీ డాళింగ్! ఈ లోకంలో గాడిదపని గాడిదే చెయ్యాలి. కుక్కపని కుక్కే చెయ్యాలి. అంచేత, మనం నిస్సహాయులం అమ్మా.''

..o o..o o.

మర్నాటి వుదయం ఈస్ట్‌పాయింట్ గెస్ట్ హౌస్‌లో జోతికి ఆరు గంటలకే తెల్ల వారింది; టెలిఫోన్ పిలుపుతో తండ్రిని సరిగ్గా ఏడు గంటలకి లేపింది. అతనికి అలవాటయిన విధంగా వెంటనే 'టీ' ఇచ్చింది.

''గుడ్మార్నింగ్ డాడీ; టీ!''

''థ్యాంక్స్''

''నన్ను క్షమించు డాడీ. నీ బాధ్యతని గుర్తించకుండా నిన్న నీ పరిపాలనను వేలుపెట్ట బోయానేమో!''

'ఓ—అలాంటిదేం లేదు.'

''సరే. రామదాసుని బందిఖానాకి పంపిశావో, ఆయన ఉద్యోగం ఊడపీకుతావో అది నీ యిష్టం. నాదొక ప్రాబ్లెం వుంది నువ్వు వినాలి.''

''చెప్పు డాళింగ్. నువ్వు చెప్పిందెప్పుడైనా విన్లేదు కనకా?''

''వింటావు కనకే చెప్తున్నాను... నాకొక గురువుగారు దొరికారు. ఆయన్ని పరిచయం చెయ్యనిస్తావా?— నిజానికి ఆయన్ని పరిచయం చెయ్యాలని ఆరునెల కిందట నువ్వు వచ్చినప్పుడే అనుకున్నాను. కాని నీ క్యాంప్ తేదీకి ముందు రోజు అతను ఉద్యోగం కోసం ఢిల్లీ ఇంటర్‌వ్యూ కెళ్ళవలసి వచ్చింది.''

'ఎవరతను? మీ ప్రొఫెసరా?'

''కాదు, నేనుగురువుగారన్నానని అంటే నేదో పెద్ద వయసు వారని అనుకోకు. అతని పేరు బాలాజి. నాకంటె మూడేళ్ళు ముందుగా ఆర్కియాలజీలో మాస్టర్ డిగ్రీ తీసుకొని, మొన్నీ మధ్యే డాక్టరేట్ డిగ్రీ కూడా తీసుకుని ఖాళీగా వున్నారు. చాలా తెలివిగల వారు. (ఛార్మింగ్‌గా ఉంటారు కూడానూ!) యు మే కాల్ హిం ఎ బాయ్ ఫ్రెండ్. కాని ఆరకం హాట్ టైప్‌కాదు. నేనిక్కడ చేరింది మొదలు నాకునోట్సులు డైరెక్షన్లు యిస్తున్నాడు. ఈ అయిదారు జిల్లాలల్లో పురాతత్వ శాస్త్ర దృష్ట్యా గొప్పవీ, ముఖ్యమైనవీ అయిన ప్రదేశాలన్నీ కూడా నాకు స్వయంగా సాయం వొచ్చి చూపించేరు. అతని వల్లనే పొందిన జ్ఞానం యింతా అని చెప్పడానికి లేదు. మేం తిరిగిన ప్రదేశాలు, అక్కడి సంస్కృతీ చూసి, ఈ దేశ సంస్కృతిలో కొన్ని ముఖ్య అధ్యాయాలు ఆయన పరిచయం, కాకపోతే తెలుసుకోలేక పోదునే అనిపిస్తుంది. ఇటు సింహాచలం, శాలిహుండం, శ్రీకూర్మం, ముఖలింగంనుంచి అటు వుండవల్లి, పిఠాపురం, నాగార్జునకొండ వరకూ ఉన్న చూపున్నాయి.- అవన్నీ నాకు చూపిం



ఎప్పటికప్పుడు నోట్స్ రాయించి, ఫోటోలు డెవలపింగూ ప్రింటింగూ చేయించి, ఈ చివరి పరీక్షలు అయిగానే ఒకపుస్తకం రాయడానికి తగినంత విషయ సంచయాన్ని సమకూర్చి పెట్టారు బాలాజీ. నిజానికి నిన్న మనం చూపిన గుహలు ఆయనతోనే. నేను తొలిసారిగా చూశాను. అదీ ఎప్పుడోకాదు. సరిగ్గా ఒక్కరోజు ముందు. అంటే మొన్న. శనివారం.... అక్కడ నేను తీసిన ఫోటోలు అన్నంతా కూర్చుని (పాపం ఆదివారం, ఎవర్నో ఆశ్రయించి) డెవలప్ చేయించి, ప్రింట్లు తీయించి, అవి నాకిద్దామని నిన్న సాయంకాలం హాస్టల్‌కి వెళ్ళాడట. నేనిక్కడ నీతో వున్నానని తెలిసి, రాత్రి ఇక్కడకి వొచ్చాడట. మనం ఇక్కడకు చేరేసరికి పదకొండైందిగా. అంచేత కలుసుకోలేక పోయాడు. పొద్దుటే ఫోన్‌చేసి చెప్పాడు. రమ్మన్నాను."

''ఓ. సర్లె. నీ కతనంటే చాలా అభిమానంలావుంది. రానీ. చూద్దాం. తప్పేముంది?''

''అతన్ని చూడ్డం కాదుడాడీ. అతనికి ఎక్కడేనా ఓ మంచి ఉద్యోగం చూస్తావని కదా ఇదంతా నీకు చెప్పడం?''

● ● ●

రెండు చేతులూ జోడించి నమస్కారం చేసేడు బాలాజీ. పవన్‌కుమార్ చౌధురికి. "గుడ్‌మాణింగ్ జోతీ. ఇదిగో ఫోటోలు. కాంటాక్ట్‌ప్రింట్స్ మాత్రం-''

''కూర్చోండి' మిస్టర్ బాలాజీ.... ఆయనకి టీ ఇయ్యమ్మాజోతీ'' అన్నాడు, పవన్‌కుమార్ చౌధురి.

''నో. థ్యాంక్స్‌సర్. అదిసరే- జోతీ తండ్రి ఈయన మీ ఫాదరా?''

చిన్నగా నవ్వింది జోతి. ''అవునూ'' అని పాలిలా అంది.

"ఏమిటి, సందేహం?" నవ్వాడు. చౌధురి.

"సారీ సర్! నాతో పరిచయం అయిన ప్పట్నుంచి జోతి తన తండ్రిగారు కల్కటాలో ఏదోవ్యాపారం చేస్తారని చెబుతూంది." నవ్వాడు బాలాజి. ఈ రైల్వే గెస్ట్‌హౌస్‌లో గదులు వ్యాపారస్తులకి యివ్వరని నా అనుమానం.... మీ పేరు చెప్పి మీరే సూట్‌లో వున్నారని అడిగితే మీ ఉద్యోగం కూడా చెప్పాడు వాచ్‌మేన్. చాలా ఆశ్చర్యపడ్డాను."

"యు వార్ రైట్. యంగ్మాన్." అని నవ్వి, మరీ ఎక్కువ నవ్వితే బాగుండదన్నట్టు. ఆనవ్వు పట్టుకుని బాత్‌రూం వేపు వెళ్లాడు. పవన్ కుమార్ చౌధురి.

"అలా ఎందుకు చెప్పావు జోతీ, ఐమ్ సారీ."

"సారీ అనవలసింది నేను బాలాజి..... తను అంత పెద్ద అధికారి అని చెప్తె ఎన్నో చిక్కులున్నాయని డాడీయే అలా చెప్పమన్నారు..... డాడీ యీ వూరికి ఏడాదికి రెండు మూడు సారు క్యాంప్స్ వస్తారు.... క్రితం సారి వచ్చినప్పుడే మీ గురించి చెప్పి, ఆయన ఏమైనా ఇంప్రెస్ అయితే అపుడు మీకు చెబుదామనుకున్నాను. మీరా టైములో ఢిల్లీ వెళ్లారు.... ఇంకో తమాషా చెప్పనా?.... మనం శనివారం వెళ్ళిన చోటికే ఆగుహల దగ్గరకే, నిన్న, నేను మా డాడీతో, మరి కొందరు ఇంజనీర్స్‌తో వెళ్లాను." కొంచెంచిన్న బుచ్చుకుని, అది తప్పి పుచ్చుకోడానికి ధోరణి మార్చింది జోతి.

బాలాజి మొహం ముడిచాడు. "ఆలైను గుహలు, రెయిలింగ్స్, మెట్లు' వాటర్ అవుట్ లెట్స్-అన్నీ ఇన్‌స్పెక్షన్ చేశారా మీ డాడీ?"

"డాడీ వూరికే ట్రాక్ చూసి చాలించుకున్నారు. నేనే ఆయన్ని విడిగా తీసుకెళ్ళి పురాతత్వ ప్రాముఖ్యమున్న ఆ స్థలాలన్నీ చూపించేను. అఫ్‌కోర్స్, ఆ విషయంలో డాడీకీ నాకూ అభిప్రాయ భేదం వొచ్చిందనుకో- నిన్నట్నుంచీ ఇవాళ తెల్లారే వరకూ నాకు డాడీ మీద కోపం వచ్చి మాట్లాడం మానేశారు. ఆయనకు ఆ అభిరుచి లేక పోతే నన్ను ఆర్కియాలజీ చదవ మనడం దేనికి?"

బాలాజి కదేమి పట్టలేదు. "సరే, అయితే- ఇంజినీర్ని ఏం చేస్తున్నారు?"

[illegible] డాడీ మాత్రం ఏం చేస్తారు! వాతావరణం అంతా అతనికి ప్రతికూలంగా ఉంది పాపం. అదీ కాక అభిరుచి వేరు-బాధ్యత వేరూ కదా."

"అలాగా" అన్నాడు బాలాజి

చౌధురి బాత్‌రూం లోంచి వచ్చాడు.

బాలాజి నిలబడ్డాడు. మొహాన చిరునవ్వు' ఉందా లేదా అన్నట్టు.

"అయాం సారీ సార్. ఈఫోటోలు జోతికి అర్జెంటుగా అందజేద్దామని మీ మకాంకి చొరవ చేసి వొచ్చేశాను. అంతే మీ పన్లకి అడ్డురావడం నా ఉద్దేశంకాదు. సెలవిప్పిస్తే వెళ్లివెస్తాను."

"అంత అర్జంటుగా వెళ్లిపోవాలా?.... కూర్చోండి".

ఇష్టం లేక పోయినా కూర్చున్నాడు బాలాజి. జోతి, అప్పటికే తను చూడ్డం అయిపోయిన ఫోటోల దొంతర తండ్రికిచ్చింది. అతను వాటిని తిరగేస్తూ అన్నాడు. "అమ్మాయి చెప్పింది. ఆర్కియాలజీ మీద మీ అభిరుచి, అర్హత అన్నీనూ. అమ్మాయికి మీరు చేసిన సాయం- థాంక్స్. మీకేదైనా ఉద్యోగం చూసిపెట్టుమని అమ్మాయి చెప్పింది. అదీ, ఓగంట కిందటే. దానిమీద అప్పుడే నేనొక మంచి నిర్ణయం తీసుకున్నాను....

మీకు జ్యోతి చెప్పేవుంటుంది.— నాకీ ప్రపంచంలో, జ్యోతి తప్ప వేరే ఏలెక్కిక మైన అనుబంధమూ లేదు! జ్యోతి చెప్పిందీ అంటే నేను చేసి తీరవలసిందే. బోధపడిందా?"

"అయాం సారీ సార్.... నాకు ఉద్యోగం యిప్పించగల గడం మీకెంతో సులభమని నాకూ తెలిసింది. కాని ఆ సహాయం మీనుంచి స్వీకరించలేను సారీ' క్షమించండి." అని మళ్లీ లేచాడు బాలాజీ.

ఏదో శక్తి తనని లాగినట్టు జ్యోతి కూడా లేచింది. అతను వెళ్లిపోతాడేమో, ఆపాలన్నట్టుగా అతని చెయ్యి పట్టుకుంది. "ఏమిటి బాలాజీ. ఇంతలోనే ఏమొచ్చింది. మీకు?.... డాడీతో అలాగేనా, మాట్లాడ్డం? డాడీ మాట యిచ్చారంటే .... మీరసలు గర్వపడాలి, తెల్సా?" ఉద్వేగంతో అంది జ్యోతి.

జ్యోతి చెయ్యి విడిపించుకున్నాడు బాలాజీ "ఆయన అధికారం, పలుకుబడి నాకు తెలియక కాదు జ్యోతీ, నిన్ను బాధపెట్టాలని కాదు,.... నువ్విందాక అన్నావే, బాధ్యత వేరూ, అభిరుచి వేరూ అని. ఆ మాటే చెబుతున్నాను." అన్నాడు.

నిర్ఘాంతపడి చూస్తున్న చౌధురి వేపు తిరిగి అన్నాడు. "మమ్మల్ని క్షమించండి సార్. మేం అట్టే బాధ్యతల్లేనివాళ్ళం. కుర్రాళ్ళం. మేం చదువుకున్నది కేవలం వొక్క విషయమే. దాంతోనే ఇప్పటిదాకా జీవించినకాలం అంతా వెళ్ళబుచ్చడం వల్ల ఆ విషయంమీద అభిమానం, అరభిమానంకూడా యేర్పడి వుండొచ్చు. మీ భావాలు అశేషమైన అనుభవాన్నిబట్టి అనంతమైన బాధ్యతల్నిబట్టీ ఏర్పడినవి. అంచేత మీ ఆలోచన్లూ వొక్క త్రాసులో తూగక పోవచ్చు. వాటికి మధ్య సంతెన లేర్పడ్డానికి వీలుకాకపోవచ్చు. అనుక, నేను మీ మెప్పు, ప్రాపకం పొందడం సమంజసంకాదు సార్. గుడ్ బై. మంచున్న వళంగా నాకు ఉపకారం చేద్దామని నిర్ణయించుకున్నందుకువందనాలు."

వెనక్కి తిరిగి చూడనైనా చూడకుండా వెళ్ళిపోయాడు బాలాజీ. దారం కట్టినట్టు జ్యోతి అతని వెనకే నడిచింది. ఆ దారం మీద పువ్వులున్నాయి. చిక్కుముడు లున్నాయి. అతని వ్యక్తిత్వవర్తన నిరుద్యోగం - అర్హత-నిరుత్సాహం-ఉద్వేగా లకి వడే ప్రకటనలు - అప్లికేషన్లూ — వాటితో వంపే బ్యాంక్ డ్రాఫ్టులూ, పోస్టల్ ఆర్డరు-ఇంటర్వ్యూలూ — వాటి కోసం అయ్యే రైలు ఖర్చులూ,సాదర్లూ- తనకి అతనిమీద పెరిగిన గౌరవం - అతనెందుకో పడుతున్న యీ కొత్త క్షోభ - ఏమిటి, ఏమిటి, ఏమిటిది? ఎందుకిలా?

తెర వొత్తిగిల్లినప్పుడు స్టేలు గొట్టాం మీద కదలాడిన రింగుల చప్పుడికి తల వెనక్కి తిప్పిచూసేడు బాలాజీ. అతను వరండా చివర ఉన్నాడు. ఆ కళ్ళల్లో అప్పటికే ఎరుపు + చెమ్మ.

"అయిదేళ్ళ కిందట తొలిసారిగా వెళ్లేను జ్యోతీ ఆ ప్రదేశానికి! అ దండకారణ్య మార్గంలో నడుతూ, లేస్తూ ఒళ్లు గీరుకుపోయినా బట్టలు చిరిగిపోయినా, ఉత్సాహమే, ఉత్కంఠే బలం చేసుకుని చేరావక్కడికి. ఓ పక్క రైల్వే లైను నిర్మాణం జరుగుతోంది. దాంతోపాటు ఆ గుహాల పరిరక్షణా సంక్షేమం నదుసాయం చూడ్డం జరుగుతోంది. ఉపయోగిస్తున్నదంతా రైల్వే వారిచ్చిన సామగ్రే. కడుతున్నది రైల్వే కాంట్రాక్టరే. అజమాయిషీ చేస్తున్నది రైల్వే ఇంజనీరే. అని తెలిసి నాకు ఒక్కసారిగా, జన్మంతా మరిచిపోలేని గౌరవం కలిగింది. అదినం దిద్దామని అక్కడ సైట్ ఆఫీసులో వున్న ఇంజనీర్‌గార్ని కలిశాను. రామదాసుగారు నా ఆవేశం చూసి నవ్వేరు. అక్కడ అప్పుడు నేను విన్న సంభాషణ ద్వారా- ఆ పనులన్నీ రైల్వేశాఖవారు చేయించడం లేదనీ, రామదాసుగారే స్వయంగా రిస్కు తీసుకుని చేయిస్తున్నారనీ, కాంట్రాక్టర్ తనకు గిట్టుబాటు కాదంటాడన్న ఊహతో అక్కడి ట్రాక్ నిర్మాణానికి మామూలుగా అయ్యే ఖర్చుకన్నా రూపాయికి పావలా లెక్కని ఎక్కువ అవుతున్నట్టు రామదాసు గారు ఎస్టిమేట్లలో చూపించారనీ తెలిసింది. రైల్వేశాఖమీద గౌరవం అలాగేవుండి, ఆ ఇంజనీర్ రామదాసుగారిమీద అభిమానం కలిగింది. వ్యక్తుల్లో ఉండేలోపాలే డిపార్టుమెంట్లకు చెడ్డపేరు తెచ్చినట్టు, వ్యక్తుల్లో ఉండే విలువలు డిపార్టుమెంట్ల మీద గౌరవం పెంచవచ్చుకదా! నాటికి నేడు, వారం రోజుల కిందట తెలిసింది, అనాడు రామదాసుగారు ఈ పన్లు చేయించి అందు మూలంగా రైల్వేకి తగిలించిన అదనపు ఖర్చువల్ల ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారని. ఎలా ఉన్నారు! చెబితే నమ్మరు! పద్దెనిమిదేళ్ల ఇంజనీర్‌గా పని చేసిన రామదాసుగారికి ఏ బ్యాంకులోను కనీసం పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో నైనా పట్టుమని పద్దెనిమిది రూపాయలు లేవు. సస్పెన్షన్ కాలంలో ప్రభుత్వం యిచ్చే అలవెన్సుతో కాలక్షేపం చేస్తున్నారు ఆయనా, ఆవిడా, యిద్దరు పెళ్ళికెదిగిన కూతుళ్ళూనూ. స్వయంకృతాపరాధానికి పడిన శిక్ష (ఈ సస్పెన్షన్) ని ఆయన చిరునవ్వుతో స్వీకరించి, శాంతంగా ఇంటి పట్టున ఉండిపోయారట. అంటే. ఏ అధికార్లనీ, ఆశ్రయించకుండా, కర్మణ్యే వాధికారస్తే మాఫలేషుకదాచన- అని అక్షరాలా పల్లిస్తూ జీవితం గడుపుతున్నారట.......

"ఆయన మనందరికంటే గొప్పవారు. కనా, జ్యోతీ! నువ్వన్నది నిజమే అభిరుచి వేరు. బాధ్యతలు వేరు.... కాని బాధ్యతలు నిర్వహించడానికి పరిపూర్ణ మానవుడక్కర్లేదు- యాంత్రికుడూ చెయ్యగలడా పని. కాని అభిరుచిని కాపాడుకోవాలంటే ప్రాధమికంగా మనిషై వుండాలి. అంచేత మీ నాన్నగారు తన బాధ్యతను ఎలాగ నిర్వహిస్తున్నారో, నేను నా అభిరుచిని రామదాసుగారిలాగే కాపాడుకుంటాను. ఆయనకా అధికారంవుంది. అలాగే నాకీ స్వతంత్రం వుందికదా....

అంచేత నన్ను పోనీ జ్యోతీ, నువ్వు బాధపడకు! గుడ్‌బై" అని చకచకా మెట్లుదిగి వెళ్ళిపోయాడు బాలాజీ.

నీరసంగా ద్వారంవరకు వెనకడుగులు వేస్తుంటూ నడిచి. ద్వారం తగలగానే ఆగిపోయింది జ్యోతి. అక్కడ చేరబడి, ఇటు వేపు మొహంపెట్టి 'డాడీ' అని ఆక్రందించింది. అటు వేపు తిరిగి బాలాజీ, డోంట్‌గో" అని అరచింది.

తెర పక్కనేవున్న పవన్‌కుమార్ చౌధురి, కూతురు ఆ ద్వారం దగ్గిర కూలబడిపోతూవుంటే పట్టుకుని, నిలబెట్టి, అక్కున చేర్చుకుని, "డోంట్ వర్రీ మై డార్లింగ్ జ్యోతీ, డోంట్‌వర్రీ మై చైల్డ్! నువ్వే గెల్చావు. దామ్మా!.........రెండూ చేద్దాం.... ఒప్పుకున్నానుగా. నీ బాయ్ ఫ్రెండ్-నిజంగా ఆ రామదాసు కంటె కూడా గొప్పవాడు!" అన్నాడు. ★